సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘటకేసర,అక్టోబర్24: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొర్రెమల్ గ్రామానికి కట్ట సాయి కిరణ్ గౌడ్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైనరూ.60,000చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయన నివాసంలో గురువారం చెక్కును అతనికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు,నాయకులు మహేంద్రచారి,పాస్టర్ మల్లేశ్ ఉన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

కీసరలోని ప్రతిష్ఠించిన శ్రీ పోచమ్మ అమ్మవారు

కీసర, అక్టోబర్ 24: కీసరలోని గ్రంథాలయం కాలనీలో శ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య గురువారం ఘనంగా జరిగింది.అంతకుముందు అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో బ్యాండ్ మేళాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్, మాజీ వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, నాయకులు రమేశ్ గుప్త, శంకర్‌గౌడ్, మచ్చాని జంగయ్యయాదవ్ పాల్గొన్నారు.

రేపు మేడ్చల్ ఐటీఐలో జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో ఈనెల 26న మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లామా చదివిన నిరుద్యోగ యువతీ యువకులు www. nic.gov. in పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని జాబ్‌మేళాకుహాజరుకావాలనిసూచించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తామని, వివరాలకు ఫోన్ నంబర్లు 9866465024, 73868094 22 సంప్రదించాలని తెలిపారు

27న కీసరలో బోనాలు

కీసర, అక్టోబర్ 24: కీసరలో ఈనెల 27వ తేదీ ఆదివారం బోనాల పండుగను నిర్వహిస్తున్నారు. బంగారుమైసమ్మ, శ్రీ పోచమ్మ, శ్రీ మహంకాళీ అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తారు.

నూతన కమిటీ

నేరేడ్‌మెట్, అక్టోబర్ 24: మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ మేరకు అధ్యక్షుడిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వంశీ, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్‌బాబు, సహాయ కార్యదర్శి నజీర్, కోశాధికారి ఈశ్వర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి దస్తావేజు లేఖరులకు దస్తావేజులలో ఎటువంటి అసౌకర్యం ఉన్న వాటిని నివృత్తి చేయటమే కాకుండా వారి వారికి లబ్ధిచేకూరేలా కృషి చేస్తామని చెప్పారు. నాకు మద్దతు తెలిపి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క దస్తావేజులకు ధన్యవాదాలు తెలిపారు.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

కాప్రా, అక్టోబర్ 24: కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఎన్.బాలమల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం కాప్రా సీపీఐ పార్టీ ఆఫీసులో కే.ప్రమీల అధ్యక్షతన బీసీ హక్కుల సాధనసమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలమల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి డీజీసాయిలుగౌడ్, సహాయకార్యదర్శి ఉమా మహేష్ తదితరులు ప్రసంగించారు.

అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ హక్కుల సాధన సమితికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీఎన్ దశరథ్, వర్కింగ్ అధ్యక్షులుగా బాపురాజు, కే.ప్రమీల, ఉపాధ్యక్షులుగా జి.కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, సత్యప్రసాద్, జే.లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కృష్ణమూర్తి, కోశాధికారిగా ఆర్.గిరిజ, కార్యవర్గ సభ్యులతో సహా 43 మందితో నూతన జిల్లా కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే భరోసా



ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 24: ఎంబీబీఎస్ సీటు సాధించి ఆర్థికంగా ఫీజుకట్టలేని విద్యార్థులకు అండగా ఉం టానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్‌కు చెందిన కావ్య, న్యూ భవానీనగర్‌కు చెందిన అఖిల, ఆలేటి విశ్వరేతన్‌రెడ్డిలు ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఆర్థికంగా వెనుకబడిన వీరికి ఎమ్మెల్యే గురువారం వారి ఇంటికి వెళ్లి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇద్దరికి రూ.60 వేలు, ఒక్కొక్కరికి రూ.29 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, లక్ష్మీనారాయణ, దయాకర్‌రెడ్డి వాసుగౌడ్, ధర్మారెడ్డి, ఉస్మాన్, నాగారం బాబుమాదిగ, దుర్గయ్య, నరేశ్, శ్రీశైలంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా రాణించాలి

చెంగిచర్ల ప్రభుత్వ పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ అజయ్‌యాదవ్, తదితరులు

బోడుప్పల్, అక్టోబర్24: ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాల్ని, సమాజసేవకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని సమాజంలో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం బోడుప్పల్ నగర పాలక సంస్థ చెంగిచెర్ల పరిధిలో టెక్నిప్ ఎఫ్ఎంసీ వ్యాపార సంస్థ ఆర్థిక సౌజన్యంతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన సముదాయాన్ని వారు ప్రారంభిం చారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ ప్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు , బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి



యాదమ్మనగర్ బస్తీలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్

మల్కాజిగిరి, అక్టోబర్ 24: చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ యాదయ్యనగర్ బస్తీలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ, సీనియర్ సివిల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అసంఘటిత కార్మిక చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. కార్మికులు లేబర్ కార్డు కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్, రాకేష్, నర్సింహ, రాజు, రాజేష్‌కన్న, ప్రభాకర్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు సమస్యను పరిష్కరిస్తాం

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, అక్టోబర్ 24 : వరద ముంపు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని వీరారెడ్డికాలనీలో కార్పొరేటర్ గురువారం పర్యటించారు. వరద ముంపు సమస్య పరిష్కారానికి రూ.10 లక్షలతో పనులు చేపట్టడడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

సాధుల్లానగర్‌లో రోడ్డుపై పారుతున్న డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, అక్టోబర్ 24: డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. గురువారం సాధుల్లానగర్‌లో రోడ్డుపైన పారుతున్న డ్రైనేజీని కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధురిమ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, కుద్దుస్ పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో చైర్మన్ పర్యటన

ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘటకేసర,అక్టోబర్24: పోచారం మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలైన కొర్రెముల,చౌదరిగూడ, వెంకటాపురం గ్రామాల్లో గురువారం చైర్మన్ కొండల్ రెడ్డి పర్యటించి కాలనీల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

రైతులకు భూసారం హెల్త్ కార్డులు అందజేసిన ఏడీఏ వెంకటరాంరెడ్డి, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు

శామీర్‌పేట, అక్టోబర్ 24 : రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏడీఏ వెంకటరాంరెడ్డి, ఇక్రిసాట్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజీత్ చౌదరి సూచించారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో ఇక్రిసాట్-లారస్ ల్యాబ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతులకు భూ హెల్త్ కార్డులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఇక్రిసాట్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజీత్ చౌదరి, మేనేజర్ సి.విజయ రంగనాథ్, చేతన నింజ్, లావణ్య, కుసుమ, లక్ష్మణ్‌రెడ్డి, మహేంద్ర, సుగుణ, నవీన్, వ్యవసాయ అధికారి ఏడీఏ వెంకటరాంరెడ్డి, ఏవో రవి, మాజీ సర్పంచ్ శిల్ప, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

బాలానగర్, అక్టోబర్ 24: తాగునీటి పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రాజుకాలనీ అంబేద్కర్ భవనం వీధిలో కొనసాగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా సీసీరోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ ఖాజా, పుష్పరాజ్, పాల్గొన్నారు.

సైన్స్‌కు టెక్నాలజీ తోడైతే అద్భుతాలే

ఇండో-ఫ్రెంచ్ సదస్సుపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ రక్ష వీర్‌జస్రా, బిట్స్ ఫిలానీ డైరెక్టర్ సౌమ్యో ముఖర్జీ

జవహర్‌నగర్, అక్టోబర్ 24: దేశ భవిష్యత్తు ఉత్పేరకంతోనే ముడిపడి ఉందని, సైన్స్‌కు టెక్నాలజీ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యువ శాస్త్రవేత్తలు నూతన ఆలోచనలతో ఉత్పేరకాలను తయారు చేయాలని సీనియర్ వైస్ ప్రెసిడెంట్(ఆర్ అండ్ డి) రిలయన్స్ ఇండస్ట్రీ డాక్టర్ రక్ష వీర్ జస్రా పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఇండస్ట్రీ, ఫెర్టిలైజేషన్‌పై ఇండో ఫ్రెంచ్, బిట్స్ ఫిలానీ సంయుక్తంగా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్(ఆర్ అండ్ డి) రిలయన్స్ ఇండస్ట్రీ డాక్టర్ రక్ష వీర్‌జస్రా హాజరయ్యారు.ఈ సదస్సులో 120మంది రీసెర్చ్ స్కాలర్స్, ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఫిలానీ డైరెక్టర్ సౌమ్యో ముఖర్జీ, జయంతి సుబ్బలక్ష్మి కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ బిట్స్ ఫిలానీ, ఫ్రెండ్ కోఆర్డినేటర్ జస్రాశారిద్, బిట్స్ ఫిలానీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి



ఏడీఈ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బాబాగూడ వాసులు

శామీర్‌పేట, అక్టోబర్ 24 : ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని బాబాగూడ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శామీర్‌పేట ఏడీఈ కార్యాలయంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శామీర్‌పేట-బాబాగూడ రోడ్డులో కొండయ్య బావి ములమలుపు మజీద్ వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ స్తంభాన్ని ఢీకొని ఇప్పటి వరకు ఐదుగురు మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. వెంటనే ఈ స్థంభాన్ని తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బలవంత్‌రెడ్డి, స్వామి, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంతోష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎల్‌డీ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఏఎస్‌డీ) తదితర కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

డిగ్రీ ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. .

హోటల్ మేనేజ్‌మెంట్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac .inలో చూసుకోవచ్చని సూచించారు.

వ్యభిచారం గుట్టు రట్టు

మహిళలు, ట్రాన్స్‌జెండర్లు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు

మూసాపేట, అక్టోబర్ 24: కూకట్‌పల్లి మెట్రోస్టేషన్ పరిసర ప్రాంతాల్లో విటులను ఆకర్షించి వ్యభిచారం నిర్వహిస్తున్న 31మంది మహిళలు, నలుగురు ట్రాన్స్‌జెండర్లను అరెస్టు చేసిన ఘటన కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోటుచేసుకున్నది. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు వివరాలు వెల్లడించారు. సీపీ, డీసీపీ బాలానగర్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ఏసీపీ సమక్షంలో 3 ఇన్‌స్పెక్టర్లు, 7 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 36 మంది పోలీస్ కానిస్టేబుళ్లు యాంటీహ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఏహెచ్‌టీయూ), షీటీమ్స్, లా అండ్ ఆర్డర్ మొత్తం 49మంది సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి కేపీహెచ్‌బీకాలనీ, భాగ్యనగర్‌కాలనీల్లో రైడింగ్ నిర్వహించారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 31 మంది మహిళలు, కేపీహెచ్‌బీకాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నలుగురు ట్రాన్స్‌జెండర్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కూకట్‌పల్లి తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జానయ్య

పాల్గొన్న వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు

- వచ్చే ఏడాది ఖాళీలు భర్తీ
- 10వ ర్యాంక్ వచ్చేలా కృషి చేయాలి
- ఈ సారి వజ్రోత్సవం నిర్వహిస్తాం
- ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా
- ఉద్యోగులు, విద్యార్థులతో నూతన వైస్ ఛాన్స్‌లర్ సమావేశం

వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 24: వర్సిటీ నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి అంతా కృషి చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ నూతన వైస్‌ఛాన్స్‌లర్ జానయ్య అన్నారు. గురువారం రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ఆడిటోరియంలో ఉద్యోగులు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన తొలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. తదనుగుణంగానే యూనివర్సిటీకి కొత్త మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఇటీవల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన సమావేశంలో వర్సిటీలో పరిశోధన, విద్య, విస్తరణలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా జనవరి 2025లోగా వర్సిటీలోని సమస్యలు, ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి తన జన్మహక్కుగా భావిస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. సాంకేతిక అర్హత లేకపోయినా కొన్ని ప్రైవేటు సంస్థలు వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలు చేపట్టడం విడ్డూరమన్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డు, స్కాలర్స్, పీహెచ్‌డీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యలు త్వరలోనే పరిష్కారం కానున్నాయన్నారు.ఈ ఏడాది వర్సిటీకి దేశవ్యాప్తంగా 37వర్యాంకు ఉండగా త్వర లో 10ర్యాంకు వచ్చేలా కృషి చేయాలని వీసీ సూచించారు. గ్రామీణ విద్యార్థులకు వ్యవసాయ విద్యను చేయడానికి రూ.10 లక్షల ఫీజును రూ. రూ.5 లక్షలకు తగ్గించి మరో 200 సీట్లు పెంచారని ఆయన పేర్కొన్నారు. 1964 నుంచి యూనివర్సిటీ కొనసాగుతుందని, ఈసారి వజ్రోత్సవం నిర్వహిస్తామని ప్రకటించారు. అంతకుముందు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

మహాత్మాగాంధీ నగర్‌లో డ్రైనేజీ నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్

మల్కాజిగిరి, అక్టోబర్ 24: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ నగర్‌లో రూ.10లక్షలతో డ్రైనేజీ నిర్మాణపనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సృజయ్, నరహరి, చన్నయ్య, నరేష్, సత్యనారాయణ, నరేందర్‌సింగ్, వెంకట్, సురేందర్ రెడ్డి శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, సందీప్ రెడ్డి, దేవేందర్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

చర్లపల్లి డివిజన్ జ్యోతినగర్‌కాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతుశ్రీదేవియాదవ్

కాప్రా, అక్టోబర్ 24: కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీలో జరుగుతున్న 250మీటర్ల సీసీరోడ్డు పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రాజుగౌడ్, గోపి, మురళీగౌడ్, వెంకట్‌రెడ్డి, రంజాన్ శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

బాబాగూడలో పశువుకు టీకా వేస్తున్న వైద్యుడు

శామీర్‌పేట, అక్టోబర్ 24: గాలికుంటు నివారణ టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని పశువైద్యాధికారి బిక్యా నాయక్ సూచించారు. తూంకుంట మున్సిపాలిటీ బాబాగూడలో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పశువైద్యులు ఎన్.భాస్కర్, ఎన్.బస్వరాజ్, ఖాజా మోహినుద్దీన్, జగదీశ్వరి, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

లక్ష్మాపూర్‌లో మందుల పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, జీపీ కార్యదర్శి శోభారాణి

శామీర్‌పేట, అక్టోబర్ 24: మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఆపరేషన్‌ల నిమిత్తం 42 మందిని దవాఖానకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ సింగం ఆంజేయులు, కార్యదర్శి శోభారాణి, వైద్యులు అభిషేక్, వరుణ్, సౌరబ్, నిశాంత్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సాయి, సుకేశ్, కల్పన, గ్రామస్తులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డులు తనిఖీ

దుండిగల్, అక్టోబర్ 24: సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక